ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 14 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## తగ్గనున్న ఐఓబీ, ఐడీబీఐ బ్యాంకుల ఈఎంఐలు

ఇటీవల పలు బ్యాంకులు రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. తాజాగా రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేట్లను(ఎంసీఎల్ఆర్) సవరించా యి. ఐడీబీఐ బ్యాంకు శుక్రవారం (సెప్టెంబర్ 12) నుంచి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ) సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చేలా ఎంసీఎల్ఆర్‌ను సవరించాయి. ఎంసీఎల్ఆర్ అనేది వినియోగదారులు తీసుకునే గృహ, వాహన, వ్యక్తిగత వంటి రిటైల్ రుణాల వడ్డీ రేట్లపై ప్రభావం చూపే ప్రామాణిక రేటు. సాధారణంగా బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ను బెంచ్‌మార్క్‌గా అమలు చేస్తాయి.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దాం

- మణిపూర్ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- హింసను వీడాలని గ్రూపులకు విజ్ఞప్తి
- ఘర్షణల తర్వాత తొలిసారిగా పర్యటన
- నిరాశ్రయ బాధితులకు ఓదార్పు
- 'ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం మణిపూర్
- దురదృష్టవశాత్తూ హింసవల్ల అందమైన రాష్ట్రంపై మరక పడింది.

3లో

# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

- ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి
- 904 టీఎంసీలు కేటాయించేలా పట్టుబట్టాలి
- నీటిపారుదల శాఖ నిపుణులు, న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- నీటి వాటాల సాధనలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ
- అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలి



**సూర్య హైదరాబాద్:**

కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలిస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తోపాటు పులిచింతలలోని జలవిద్యుత్తు ప్రాజెక్టులు మూతపడే ప్రమాదం ముంచుకొచ్చింది. తెలంగాణ తరఫున సరైన వాదనలను వినిపించేందుకు ఇదే మంచి అవకాశం. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ జారవిడవొద్దు. "కృష్ణాలో నికర, మిగులు, వరద జలాల్లో ఏవైనా సరే... తెలంగాణకు చెందాల్సిన వాటాలో చుక్క నీటిని కూడా వదులుకునేది లేదు. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరుతాం. ఇందుకోసం ట్రిబ్యునల్‌లో సమర్థ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి - మిగతా2లో

## రేయింబవళ్లు.. రైతుల క్యూ!



- యూరియా కోసం తప్పని తిప్పలు.. ఆగ్రహంలో రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- క్యూలో ఘర్షణలు పెరగడంతో క్విక్ రియాక్ట్ టీంల పహారా, పోలీసు స్టేషన్లలో రైతులకు యూరియా టోకెన్లు
- కామారెడ్డి, మెదక్, కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో కొరత తీవ్రం
- వరి పొట్ట దశకు రావడంతో అన్నదాతల్లో ఆందోళన



## చంద్రుడిపైకి మీ పేరు!

- జాబిల్లి చుట్టిరానున్న ఎస్‌డీ కార్డ్
- ఈ కార్డులో సామాన్యుల పేర్లు
- ఆర్టెమిస్-2 మిషన్‌లో నాసా అవకాశం

3



## డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు

- ప్రజలను హింసించే వారిని ఎవ్వర్నీ విడిచిపెట్టం
- నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోంది
- దక్షిణాది రాష్ట్రాల బలం తగ్గిపోయే ప్రమాదం ఉంది

3

## సింగిల్ డిజిట్ శిక్షలేనా ?

- కేసులు నమోదు చేస్తున్నా.. శిక్షల శాతం ఎందుకు పెరగడం లేదు?
- ఒక లైసెన్సు తీసుకొని మూడు బార్లు నడిపిస్తుంటే మీ నిఘా ఏమైనట్టు?
- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సమీక్షలో మంత్రి జూపల్లి ప్రశ్నల పరంపర
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో సరిపెట్టి నీళ్లు నమిలిన యంత్రాంగం
- కింగ్‌పిన్‌లను గుర్తించి పీడీ చట్టం పెట్టండి
- అవసరమైతే ఆయుధాలిస్తాం... ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశాలు



**సూర్య హైదరాబాద్:**

'ప్రతిరోజూ అక్కడో ఇక్కడో దాడి చేసి అక్రమ మద్యం, గంజాయి, డ్రగ్స్ పట్టుకుంటున్నారు. కేసులు నమోదు చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఈ దాడులు కొంత ఎక్కువగానే కనిపిస్తున్నాయి. కానీ, మరి ఈ కేసుల్లో నిందితులకు శిక్షలెందుకు పడడం లేదు ? శిక్షలు సింగిల్ డిజిట్‌కే పరిమితమా? శిక్షల శాతం గతం కంటే ఎందుకు పెరగడం లేదు'అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. 'మహారాష్ట్ర పోలీసులు ఇక్కడకు వచ్చి డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించేంతవరకు సమాచారం మీకెందుకు రాలేదు? మీ నిఘా ఏం చేస్తున్నట్టు? ఒక్క బార్‌షాప్ కోసం లైసెన్స్ తీసుకొని అదే లైసెన్స్ మీద రెండు, మూడు బార్లు నడిపిస్తుంటే మీ నిఘా ఏమైంది? వైన్‌షాపులు, బార్లపై నిఘా ఎందుకు తగ్గిపోయింది'అని ఆయన నిలదీశారు. శనివారం నాంపల్లిలోని తెలంగాణ ఆబ్కారీ భవన్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ అధికారుల పనితీరుపై మంత్రి సమీక్షించారు. అక్రమ, కల్తీ మద్యం, కల్లు, డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగం, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ - మిగతా2లో

## ఈవీఎంలను మ్యానిపులేట్ చేయలేరని చెప్పలేం



- చేసినట్టు ఇప్పటివరకు ఆధారాలు లేవు
- ఎస్ఐఆర్ పేరుతో ఈసీ తన పరిధి దాటింది
- పౌరసత్వాన్ని రుజువు చేసుకునే బాధ్యతను పౌరులపై వేసింది.. గతంలో ఎన్నడూ ఈసీ అలా చేసిన సందర్భం లేదు
- ప్రమాదంలో భూమి, చదువులేని పౌరుల ఓటు
- అజయ్‌గాంధీ స్మారక ఉపన్యాసంలో .. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ అశోక్ లావాసా

**సూర్య హైదరాబాద్:**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లను మ్యానిపులేట్ చేసే అవకాశాలను తోసిపుచ్చలేమని కేంద్ర ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ అశోక్ లావాసా అన్నారు. అయితే, దేశంలో ఈవీఎంలను మ్యానిపులేట్ చేస్తున్నట్లు తాను భావించటంలేదని తెలిపారు. ఏ దేశంలోనూ ఈవీఎంలను దుర్వినియోగం చేసినట్టు ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఈవీఎంలపై కోర్టుల్లో 40కిపైగా కేసులు వీగిపోయాయని గుర్తుచేశారు. మంతన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని విద్యారణ్య పాఠశాలలో 'కేంద్ర ఎన్నికల సంఘం: ముప్పేట దాడిలో ఓ కాపలాదారుడు'అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో అశోక్ లావాసా.. మంథన్ సహ వ్యవస్థాపకుడు 'అజయ్ గాంధీ'స్మారక ఉపన్యాసం ఇచ్చారు. సాంకేతిక రంగంలో శరవేగంగా మార్పులు వస్తున్న ప్రస్తుత తరుణంలో ఎన్నికల ప్రక్రియపై నిరంతర నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. - మిగతా2లో




## ఇథనాల్ బ్లెండింగ్ విఫలం

- డీజిల్‌లో ఇథనాల్ కలపడం విఫలమైందని గడ్కరీ అంగీకారం
- ఐసోబ్యూటనాల్‌ను కలపడంపై పరీక్షలు చేస్తున్నట్టు వెల్లడి

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్.సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య:** భవన నిర్మాణ కార్మికులందరూ దేశ అభివృద్ధిలో కీలక పోషిస్తున్నారని, సెప్టెంబర్ 19న చౌటుప్పల్ లో జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు అన్నారు. శనివారం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జిల్లా మహాసభల కరపత్రంను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోములు మాట్లాడుతూ.. అందమైన భవనాలు,బహుళ అంతస్తులు నిర్మిస్తూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రిషన్, భవన నిర్మాణానికి పూర్తి కావడానికి పనిచేసే కార్మికులందరూ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు ఎండి పాషా మాట్లాడుతూ.. నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారిలో అత్యధిక కార్మికులే అనేక కష్టాలు అనుభవిస్తున్న తరుణంలో సిఐటియు సహకారంతో దశాబ్దాల పోరాటాల ఫలితంగా 1996 భవన



నిర్మాణ కార్మిక చట్టం వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కోడ్ ను రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణముని రాములు, కలకుంట్ల శివ, శ్రీరాములు, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఆదిమూలం బండారు నరసింహా, తూర్పునూరు మల్లేష్, స్వామి, ఉస్కాకుల శ్రీను, అంజిరెడ్డి, పాండు, కనకయ్య, ఐలయ్య, ధర్మారెడ్డి, ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ లో గ్రాండ్ పేరెంట్స్ డే,జాతీయ హిందీ దివస్ వేడుకలు

**చౌటుప్పల్.సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సెప్టెంబర్ మాసంలో నిర్వహించే గ్రాండ్ పేరెంట్స్ డే తాతయ్య, నాన్నమ్మ, అమ్మమ్మల వేడుక సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు, తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ,అత్తా కోడళ్ల వేషధారణలతో విచ్చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... నేటి సమాజంలో ఇంటిలోని వృద్ధుల యోగక్షేమాలను పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులను వృద్ధాశ్రమాలకే పరిమితం చేస్తున్నారన్నారు. అటువంటి ఈ తరుణంలో ఇంటిలోని వృద్ధులకు కావలసినది తీయని పలకరింపు అని విద్యార్థులు నాటక రూపంలో ప్రదర్శించిన తీరు ఆకట్టుకుందన్నారు. వృద్ధులు మనుమండ్ల, మనమరాలు ఆప్యాయతను కోరుకుంటారని, చిన్నారులకు కథలు చెప్పి మంచి పద్ధతులు నేర్పుతారని అలాంటి వృద్ధులను గౌరవించి, ప్రేమగా ఆప్యాయతగా మెలగాలని



విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కలగాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల చైర్పర్సన్ బండి వీణ కుమార్ రెడ్డి తెలియజేశారు. అనంతరం పాఠశాలలో అదేవిధంగా సెప్టెంబర్ 14 రోజున నిర్వహించే జాతీయ హిందీ దివాస్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా



హిందీ భాష ఔన్నత్యాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులు ఉపన్యసించారు. హిందీ భాషో పాధ్యాయులు, ఆరిఫ్ కి, జ్యోతికి అభినందనలు తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి జాతీయ హిందీ దివస్, గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# సొంత ఖర్చు తో పేదోళ్ల విద్య కు పెద్దపీఠ వేస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

ఓ వైపు రెసిడెన్షియల్ పాఠశాలల్లో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పిస్తూ

మరోవైపు ప్రభుత్వ బడుల్లో నూతన డెస్క్ బెంచీల ఏర్పాటు

కొత్త బెంచీలపై కూర్చుని మురిసిపోతూ పాఠాలు వింటున్న విద్యార్థులు

**మునుగోడు, సెప్టెంబర్ 13( ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికి గ్రామాలలో మార్నింగ్ వాక్ కార్యక్రమం శ్రీకారం చుట్టారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో గ్రామీణ సమస్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పైన విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకునేవారు... మార్నింగ్ వాక్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి బెంచీలు సరిగా లేవని విద్యార్థులు రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు... త్వరలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని ఆ నిమిషమే హామీ ఇచ్చారు.. విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత ఖర్చు ( 7 లక్షల రూపాయల వ్యయం



) తో పలివెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు ఇచ్చారు.. కార్పొరేట్ పాఠశాలలో ఏ విధమైన నాణ్యతలో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు.. గతంలో తమ పాఠ్యపుస్తకాలను ఎక్కడపడితే అక్కడ వేయాల్సి వచ్చేదని డెస్క్ బెంచీలు ఎమ్మెల్యే సార్ ఇచ్చిన తర్వాత కూర్చున్న ప్లేస్ లోనే



పాఠ్యపుస్తకాలను కూడా దాచుకునేలా బెంచిలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు మురిసిపోతున్నారు.. విద్యార్థిని విద్యార్థులు కొత్తగా ఏర్పాటు చేసిన డెస్క్ బెంచ్ లపై క్రమశిక్షణతో కూర్చొని శ్రద్ధతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ సంతోషపడుతున్నారు... రాజగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న తీరును చూసి గ్రామస్తులు కృతజ్ఞతలు చెబుతున్నారు..

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13( ప్రభాత సూర్య ):** తెలంగాణ రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో పర్యటన సందర్భంగా ట్రిబుల్ ఆర్ భూ బాధితుల రైతుల పక్షాన పోరాడుతున్న తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ భూమి కోలిపోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరానికి బహిరంగంగా మార్కెట్ల రేటు కంటే రెండింతలు ఎక్కువ ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, భూమికి బదులు ఒక ఎకరానికి రెండు ఎకరాలు కొనుగోలు చేసిన ఇవ్వాలి. రైతుని సంతృప్తి పరిచి గుంజుకోవడం సరైనది కాదు రైతేసిన రాష్ట్రం ఏది కూడా బాగుపడలేదు కాబట్టి ట్రిబుల్ ఆర్ భూబాధితులకు ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు



తెలంగాణ భిక్షం, మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు నలపరాజ్ రమేష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సురేష్, యువజన సంఘం జిల్లా నాయకులు రాచకొండ గిరి, వర్ధన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు అక్రమ అరెస్టులు సరైనది కాదు ట్రిబుల్ ఆర్ బాధితులు




**గట్టుప్పల్ ప్రభాతసూర్య 13** సెప్టెంబర్ 13వ తేదీన తెల్లవారుజామున గట్టుప్పల్ పోలీసులు వామపక్ష నాయకులు, రైతులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైన విధానం కాదని రైతు సంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య తెలిపారు. ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ మార్పు చేయాలని, భూములు, ఇండ్లు కోల్పోయిన రైతులకు న్యాయమైన మద్దతు కల్పించాలని వామపక్షాలు నిరంతరం ముందుకు వస్తున్నాయని చెప్పారు. చౌటుప్పల మండల కేంద్రంలో నిన్న జరిగిన ధర్నా కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ రోజు తెల్లవారుజామున వామపక్ష నాయకులు, మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, అలాగే మరికొంత మంది రైతు నాయకులను అక్రమంగా ముందస్తుగా అరెస్ట్ చేయడం అస్వీకరించదగిన చర్య అని, ఇది ప్రజా సంక్షేమాన్ని దాటి ప్రభుత్వ నిర్బంధ చర్యగా భావించామని ఆయన పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ కంటే డబుల్ రేటు నష్టపరిహారం చెల్లించాలని, భూమివారి కోసం భూమితో భూమి, ఇండ్లకే ఇండ్లు కట్టించి వారికి ఆశ్రయం కల్పించాలని, సరైన న్యాయం జరగకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో న్యాయ మార్గాల కోసం నిరంతర ప్రజా ఉద్యమాలు చేపడతామని రైతు సంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, రైతులు: మోదుగు సత్తిరెడ్డి శేఖర్ రెడ్డి బండారు అంజయ్య భీమనపల్లి మారయ్య కట్ట వెంకన్న పబ్బు మారయ్య గుమ్మికొండ అల్వాల్ రెడ్డి వర్కాల యాదగిరి చెరిపెల్లి చంద్రమౌళి తదితరులు. పాల్గొన్నారు

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్. సెప్టెంబర్13. ప్రభాత సూర్య:** వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అన్నారు. శనివారం చౌటుప్పల్ మార్కెట్ యాడ్ హాల్లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... వికలాంగులకు 6000 రూపాయలు, చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచి ఇవ్వాలని అన్నారు. కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని హెచ్చరించారు . ఈ నెల 15 వ తేదీన మండల రెవెన్యూ కార్యాలయాల దిగ్బంధనం, 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచి ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం వేలాదిమంది వికలాంగులు, చేయూత పెన్షన్ దారులతో ఎమ్మార్వో కార్యాలయాలను వేలాదిమంది పెన్షన్ దారులతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరి మార్చుకొని వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని, నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, వికలాంగుల హక్కుల సంఘం జిల్లా నాయకులు ఎర్ర వీరయ్య, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్,ఎమ్మార్పీఎస్ తాళ్ల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ కుమార్, వికలాంగుల సంఘం మండల నాయకులు గడ్డం ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు




**తుర్కయంజాల్, సెప్టెంబర్ 12, ప్రభాత సూర్య:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల లో భాగంగా శనివారం రోజున తుర్కయంజాల్లోని అరుణ కన్వెన్షన్ హాల్లో "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వాస్తవాలు, వక్రీకరణలు" అనే అంశంపై టీ ఎస్ యుటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆవాజ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అబ్బాస్ హాజరై, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విశిష్టతను, ఆనాడు కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను,భూస్వాముల అణచివేతల నుండి ప్రజలను రక్షించడానికి,నిజాం ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలను సవివరంగా ప్రస్తావించారు.ముఖ్యంగా 1946 సెప్టెంబర్ 11న ప్రారంభమైన సాయుధ పోరాట పిలుపు చారిత్రక మలుపుగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు.అబ్బాస్ ప్రస్తుత సమాజంలో కొన్ని మతోన్మాద శక్తులు చేస్తున్న దుష్ప్రచారాలను ఎత్తి చూపుతూ,అసలైన విముక్తి అంటే ఏమిటి? విలీనం అంటే ఏమిటి? విమోచనమంటే ఏమిటి? అనే ప్రశ్నలపై 1946%-%1951 మధ్య జరిగిన సంఘటనలను వివరిస్తూ, నిజాం ప్రభుత్వం రజాకారుల దురాగతాలను కూలంకషంగా వివరించారు.మేధావులు మౌనంగా ఉంటే చరిత్రను వక్రీకరించే అవకాశం ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య, సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు పగడాల యాదయ్య,యుటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, ఉపాధ్యక్షులు బింగి రాములయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ, సిఐటియు నాయకులు కిషన్,మహేశ్వరం మండలాధికారి కసనా నాయక్, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొడ్డుపల్లి రాములయ్య, జిహెచ్ఎం శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రారంభం

**నల్గొండ సెప్టెంబర్ 13 ప్రభాత సూర్య** పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అన్ని పథకాల లబ్ధిని మహిళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసికట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రహదారికి ,నాగార్జునసాగర్ రహదారికి చేరువలో ఉండటం, పెట్రోల్ పంపు తో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా,సూపర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏ ఐ జి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల తో



పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని, కనగల్ లో పి హెచ్ డి లో గ్లూకోమా సెంటర్ ఏర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటిపాములలో సోలార్ విద్యుత్ ముందుకు వెళ్తు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. ఐ ఓ సి ఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం...!

-షీ టీం ఇన్చార్జి ప్రభు చరణ్
-చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్

**చౌటుప్పల్. సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య :** షీ టీం బాలికలకు రక్షణ కవచంగా ఉంటుందని, మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని షీ టీం ఇన్చార్జి ప్రభు చరణ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ పాఠశాలలోని 6 నుండి 10 వ తరగతి వరకు విద్యార్థినులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్, ఎస్సై అజయ్ భార్గవ్ లు పాల్గొని మాట్లాడుతూ... మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపుల వలన ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే నిర్భయంగా పోలీస్ షీ టీమ్స్ ను సంప్రదించి వేధింపుల నుండి విముక్తి పొందాలని సూచించారు. షీ టీమ్స్ మహిళల భద్రత కోసం బస్టాండ్, విద్యాసంస్థలు వంటి ప్రదేశాలలో నిఘా ఉంచుతున్నామని ఎక్కడైనా విద్యార్థినీలు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.బాలికలకు రక్షణ కవచంగా షీ టీమ్స్ పని చేస్తుందని తెలిపారు. బాలికల పట్ల







ఎవరైనా ర్యాగింగ్, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వెంటనే షీ టీంకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు. మీకు ఎటువంటి సమస్య ఉన్న మీ తల్లిదండ్రులకు, స్కూల్ టీచర్ కు, షీ టీంకు తెలియజేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. బాలికలకు సమాజంలో ఉండే సమస్యలపై అవగాహన కలిగించారు. అలాగే బాలికలు ధైర్యంగా సమాజంలో మెలగాలని, విద్యార్థులు సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని వివరించారు. షీ టీమ్స్ ద్వారా పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... విద్యార్థినీలను ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురి చేసినా, శారీరకంగా హింసించినా, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు మార్ఫింగ్ చేసినా ధైర్యంగా షీ టీమ్స్ పోలీసులకు తెలియజేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్, చైర్మన్ కె వి బి కృష్ణ రావు,ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు శివరాణి,శివాని, శ్రీదేవి, అవనిజ,అలివేలు,సౌజన్య, సంధ్యారాణి, ఇందు శ్రీ, నోవాశ్రీ, వెంకటేష్, నరేష్, బిందు తదితరులు పాల్గొన్నారు.రి

# ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చౌటుప్పల్.సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య :** రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం రైతులను ఒప్పించకుండా భూములను బలవంతంగా లాక్కుంటామంటే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం చౌటుప్పల్ లోని ఎస్.ఎం. ఆర్ కన్వెన్షన్ హాల్ లక్కారం లో జరిగిన ట్రిబుల్ ఆర్ బాధిత రైతుల సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పాల్గొని మాట్లాడుతూ.. ఓ ఆర్ ఆర్ రింగు రోడ్డుకు అన్ని ప్రాంతాల్లో సమాన దూరంలో ఏర్పాటు చేయాల్సిన ట్రిబుల్ ఆర్ ను ఒక్కో ప్రాంతంలో ఒక్కో తిరుగా అలైన్మెంట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. చౌటుప్పల్ పరిసర ప్రాంతానికి ఉత్తర దక్షిణ భాగంలో 28 కిలోమీటర్ల దూరం తగ్గించి అలైన్మెంట్ క్రాసింగ్ చేశారని, బడా పారిశ్రామిక కంపెనీల మేలు కోసం అలైన్మెంట్ క్రాసింగ్ చేశారని మిగతా ప్రాంతాల్లో 40, 50 కిలోమీటర్ల తీసుకొని చౌటుప్పల్ లో 28 కిలోమీటర్లు మాత్రమే తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు.దివిస్ పరిశ్రమను కాపాడడం కోసమే అలైన్మెంట్ మార్పులు చేశారని అన్నారు. పేద రైతులు తాము తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు





కోల్పోయే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దల భూములు కాపాడడం కోసం పేదల భూములు కోల్పోయేలా మోసపూరితంగా వ్యవహరిస్తే సహించబోమని అలైన్మెంట్ క్రాసింగ్ పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయని యెడల తమ పార్టీ రైతులందరిని కలుపుకొని ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన చేసినప్పుడు భూసేకరణ అనేది రైతులకు నష్టం జరగకుండా ఉండాలని అన్నారు. దివిస్ కంపెనీ మేలు కోసం పేదలను ఇబ్బందులు గురి చేయవద్దని కోరారు.భూములు కోల్పోతున్నటువంటి రైతులకు భూమికి భూమి ఇవ్వాలని భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు చింతల దామోదర్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, బచ్చనగొని గాలయ్య, కురుమిద్ద శ్రీనివాస్, దోనూరి నర్సిరెడ్డి, నడికుడి అంజయ్య, పగిళ్ల మోహన్ రెడ్డి,బోరెం ప్రకాశ్ రెడ్డి, సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, పల్లె పుష్ప రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మునగల రమణారెడ్డి, గాజుల భగత్,కొందూరు వెంకటేష్, ఉడుత రామలింగం, పల్లె మధు, మల్లేష్, టంగుటూరి దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ డివిజన్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పర్యటనలో భాగంగా దీన్ దయాల్ నగర్ కాలనీలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ దీన్ దయాల్ నగర్ లో గత కొన్ని నెలలుగా రోడ్డు, డ్రైనేజ్ పైపులు వేయలేదని వాటి వల్ల బస్తీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బంది, జిహెచ్ఎంసి ఈ ఈ ఫోన్ చేసి మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో రోడ్డు వేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా గతంలో దీన్ దయాల్ నగర్ కాలనీ లో దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు బండి రమేష్ సందర్శించి 50 వేల రూపాయలు అమ్మవారి గుడికి ఇస్తానని మాట ఇచ్చారు. బస్తీకి వచ్చిన సందర్భంగా బస్తి ఆలయ కమిటీ చైర్మన్ విజయ





భాస్కర్ రెడ్డి కి రూ. 50,000/- చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సాయిల్ యాదవ్, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, అశోక్ కుమార్, నాగరాజ్, నరసింహ యాదవ్, మాన య్య, రాములు, మీనా, కుర్మయ్య, జగదీష్, ఆయాజ్, హమీద్, వరహాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామంలో కొన్ని చోట్ల చీకటి మయంగా మారడంతో చలించిన

ప్రముఖ వ్యాపార వేత్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు నలపరాజు స్వామి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13( ప్రభాత సూర్య ):** ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాలు కుంటు పడుతున్నాయి అందులో భాగంగా సర్వేల్ గ్రామంలో వీధి దీపాలు లేక ..త్రాగడానికి, వాడుకోవడానికి నీరు లేక.. తడి చెత్త, పొడి చెత్త తీసుకుపోవడానికి ట్రాక్టర్ లేక.. అనేక సమస్యలతో సతమత మవుతున్న తరుణంలో.. నలపరాజు స్వామి తన వంతు కృషిగా అత్య అవసరం ఉన్న చోట వారి యొక్క స్వంత నిదులచే వీరమళ్ళ గోపాల్ ఇంటి దగ్గర ఇనుప స్తంభం వేయించి 36 వాట్స్ ఎల్ఈడి బల్బు గుండె శ్రీశైలం ఇంటి దగ్గర 36 వాట్స్ ఎల్ఈడి బల్బు ఈసం యాదయ్య మాజీ ఎంపీటీసీ ఇంటి దగ్గర 36 వాట్స్ ఎల్ఈడి బల్బు వెలిగించి వారి యొక్క అవసరాలను తీర్చడం జరిగింది. నలపరాజు స్వామి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సర్వేల్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మరెంతో అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈసం యాదయ్య, తంగలపల్లి అనంతం చారి, శేఖర్, సత్యనారాయణ, వీరమల్ల గోపాల్, జంగయ్య , చిలకరాజు మల్లేష్ , శ్రీశైలం , తదితరలున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు-
చల్లమల్ల కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మొగుదాల యాదయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఉప్పరగొని అంజయ్య తల్లి ఉప్పారగొని నర్సమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి ఇరు కుటుంబాలను పరామర్శించి మొగుదాల యాదయ్య కుటుంబానికి 25,000 రూపాయలు, ఉప్పరగొని నర్సమ్మ కుటుంబానికి 20,000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నీరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస మల్ల యాదయ్య,చిలువేరు నరసింహ, బైకని నరేందర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,మినుగు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## నాణ్యతలేని ఇంకుడు గుంతలు

నెల రోజుల లోనే శిధిలావస్థ
పట్టించుకోని అధికారులు



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధి లోని లింగవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా వర్షపు నీటిని నిలువ ఉంచుకోవడానికి ఒక మంచి ఉద్దేశంతో ఇంకుడు గుంతల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగింది. కానీ మన కాంట్రాక్టర్లు, అధికారులు వాళ్ల స్వార్థాల కోసం వాళ్ళ కమిషన్ల కోసం నాణ్యతలేని కట్టడాలు కట్టి నిండా నెల రోజులు కాకముందుకే ఇంకుడు గుంత కోసం కట్టుకున్న గోడలు నెర్రెలు పారి కూలిపోవడం జరిగింది. ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, అధికారుల నిర్లక్ష్యమా, దీనికి బాధ్యులు ఎవరు? దీనిని వెంటనే అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాల్సిందిగా మా యొక్క విన్నపం.

## శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ని సన్మానించిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గానికి బేరి రామచంద్ర యాదవ్ ఘనంగా శాలువాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు మిత్ర బృందం కూడా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శేరిలింగంపల్లి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా మారోజు ప్రభాకర్ చారి, ఉపాధ్యక్షులుగా అంబిడి రఘుచారి, ప్రధాన కార్యదర్శిగా పవిత్ర ఆంజనేయులు చారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా బసవపురం నరేంద్ర చారీ, కోశాధికారిగా పసుమాముల శ్రీధర చారి సలహాదారుగా వలబోజు మాణిక్య చారి సలహాదారుగా గోవిందాచారి కార్యవర్గంలో వలబోజు రవి కాంతా చారి, పిడిశెట్టి వేణుగోపాల్ వలబోజు శ్రీకాంత్ చారి, సుంకోజ్ సంతోష్ చారి నడిమింటి యాదగిరి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్రయాదవ్ ఆహ్వానం మేరకు పాల్గొని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి తన పూర్తి మద్దతు తెలియజేస్తూ బీసీ ఐక్యవేదికలోకి మీరు కూడా మిత్ర బృందంగా ఏర్పాటు కొరకు పరస్పర సహకారం కొరకు మాతో పాటు పనిచేయాలని మీ ప్రతి సమస్యలో మేముంటామని చిన్న చిన్న సమస్యలను మీ కార్యవర్గం పరిష్కరించాలని పేర్కొనడం జరిగింది మొత్తంగా మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ లవి బానిస బతుకుల లాగా ఆంగ్లేయులు నిజాంరాజులు అదేవిధంగా ఆంధ్ర పెద్దలు, అగ్రవర్ణాల వారు మనల్ని దోచుకుని బానిసలుగానే ఉంచుతున్నారు కాబట్టి మీరందరూ సహకరించి బీసీ ఐక్యవేదిక అన్ని కులాలు అన్ని సంఘాలు మనమందరం కలిసి పోరాటం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు పోదామని అధికారం అన్ని సమస్యలకు ఒక మాస్టర్ కీ అని తెలియజేస్తూ మనమందరం కలిసి పనిచేద్దామని చెప్పడం జరిగింది.ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులతో పాటు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరి లింగంపల్లి బాపునగర్ గోపి నగర్ అధ్యక్షులు హరి అభిమానంగా యన్ రెడ్డి కుశాల్ రెడ్డి, రఘుచారీ ఉపాధ్యక్షుడు, కృష్ణ చారి, బాల్రాజ్ యాదవ్, రఘు యాదవ్, రాఘవేందర్, గోపి చారి, అభిమానులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# స్పిరిట్ మూవీ నిర్మాత నరసమ్మ వెంకటేశ్వర్లు సన్మానించిన శ్రీశైలం యాదవ్.



శేరిలింగంపల్ల ప్రభాత సూర్య : మరొకసారి తన మానవత్వని చాట్టుకున్నా ఇండియన్ యూత్ కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎలక్టెడ్ వైస్ ప్రెసిడెంట్ మారమోని శ్రీశైలం యాదవ్ ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గా పరిచయమై ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరినో చేరదీస్తూ ఎందరికో ధైర్యమే ఇవ్వడం కాకుండా ఒక పేద రైతు కుటుంబ నికి చెందిన స్పిరిట్ మూవీ నిర్మాత ఐన నరసమ్మ వెంకటేశ్వర్లు తన ఇంటికి పిలిపించుకొని వారు చేసిన సినిమా గురించి ఆ సినిమా కోసం వాళ్ళు పడిన కష్టాలు నష్టాలు తెలుసుకొని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక చదువు లేని మహిళా తన చిన్న వసులోనే ఒక ఒక కలకని ఆ కల కోసం తన జీవితనే పణంగా పేటి ఆమె కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టుకొని అవి చాలక వారి జీవన ఆధారం ఐన మేకలు గేదెలను కుడా అమేసి సినిమా తీసి ఆమె కళని నిరవేర్చుకోని పని మనది ఫలితం ఆ దేవిని దయ అంటుగా ఆత్మ విశ్వాసం కొలిపోకుండా తన సొంత ఊరులోనే ఒక హొటల్ పెట్టుకోని మల్లీ జీవనం సాగిస్తూ మొత్తం కోటిరూపాయలు పెట్టి జోగిని జీవితాలు ఆధారంగా 8త్ వండర్ అనే బ్యానర్ మీద ఒక చిత్రాన్ని రూపొందించి నెక్ట్స మంత్ మూవీని రిలీజ్ చేయాలని చూస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని శ్రీశైలం యాదవ్ అంటూ ఇంకా సినీ వర్గాల నుంచి వీళ్లకు ఇంకా మరింత సపోర్ట్ రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# ఫ్యాషన్, ఫన్, సెలెబ్రిటి గ్లామర్ ల మరపురాని మధ్యాహ్నం.....

ఇబ్రహీం అలీ ఖాన్ రోన్ కొత్త సేకరణ ప్రారంభం..

షాపర్స్ స్టాప్ ఇనార్బిట్ మాల్, హైదరాబాద్ వద్ద ఇబ్రహీం అలీ ఖాన్ రోన్ కొత్త సేకరణ ప్రారంభం..

**మాదాపూర్ ప్రభాత సూర్య :** భారతదేశపు ప్రముఖ ఫ్యాషన్, అందము గిఫ్టింగ్ గమ్యస్థానము, షాపర్స్ స్టాప్ హైదరాబాదులోని తన ఇనార్బిట్ మాల్ లో నటుడు , యూత్ ఐకాన్ ఇబ్రహీం అలీ ఖాన్ తో తారలతో కూడిన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా , క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీతో కలిసి బ్రాండ్ యొక్క కొత్త అంబాసిడర్ గా నటుడిని ప్రకటిస్తూ ప్రముఖ పురుషుల దుస్తుల బ్రాండ్ రోన్ నుండి తాజా కలెక్షన్ ప్రారంభం జరిగింది. ఇబ్రహీం, కొత్త ఫ్యాషన్ కలెక్షన్ ను చూడటానికి వచ్చిన ఫ్యాన్స్, షాపర్స్ ను ఆకట్టుకుని ఈ వేడుక విజయవంతంగా జరిగింది. తల నుండి కాళ్ళ వరకు రోన్ దుస్తులు ధరించిన ఇబ్రహీం బ్రాండ్ యొక్క ఆధునికత,యవ్వన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఫ్యాషన్, సంగీతము మరియు సెలెబ్రిటి గ్లామర్ ల మరపురాని మధ్యాహ్నాన్ని సృష్టించారు. ఈ వేడుక గురించి వ్యాఖ్యానిస్తూ.. కవీంద్ర మిశ్రా కస్టమర్ కేర్ అసోసియేట్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ, షాపర్స్ స్టాప్ లిమిటెడ్, ఇలా అన్నారు, షాపర్స్ స్టాప్ వద్ద మేము మా వినియోగదారులకు ఉత్తమమైన, ప్రీమియం ఫ్యాషన్ అనుభవాలు అందించుటకు నిరంతరం ఆవిష్కరణలు చేస్తూనే ఉంటాము. ఇబ్రహీం అలీ ఖాన్ తో హైదరాబాదులో జరిగిన రోన్ యొక్క తాజా కలెక్షన్ ప్రారంభము, యవ్వనము, స్టైల్ మరియు వ్యక్తిత్వముల సంబరము. తమ ప్రత్యేక స్టైల్ ను వ్యక్తపరచే నమ్మకాన్ని అందించే సాహసోపేతమైన, ట్రెండ్ సెట్ చేసే డిజైన్లను కలుపుతూ రోన్ మా పోర్ట్?ఫోలియోకు ఒక విభిన్నమైన స్థానాన్ని తెస్తుంది.ఈ వేడుక తన వినియోగదారులకు తాజా మరియు క్యురేట్ చేయబడిన ఫ్యాషన్ ఎంపికలను అందించాలనేషాపర్స్ స్టాప్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అంజనా రెడ్డి, రోన్ సహ-వ్యవస్థాపకురాలు ఇలా అన్నారు రోన్ ప్రయాణము ప్రారంభం అయినప్పుడు షాపర్స్ స్టాప్ సహకారము ఎప్పుడు నాకు ఉంది. ఈ మార్గములో మేము అప్పటి నుండి కలిసి ప్రయాణించాము. మా కథలో పెద్ద భాగము అయిన ఈ ప్రదేశములో మా కొత్త కలెక్షన్ ను ఇబ్రహీం తో ప్రారంభించడం మాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. రోన్ బ్రాండ్ అనుభవము మరియు ఉత్పత్తులు ఉత్తమ విధానములో తీసుకొనిరాబడ్డాయని నిర్ధారిస్తూ.. కవీంద్ర మిశ్రా కూడా ఇబ్రహీం అలీ ఖాన్ ఇలా అన్నారు, "సహజంగా, ఆత్మవిశ్వాసంతో ఉండే విధంగా ఉంటాయి కాబట్టి రోన్ తో కలవడం చాలా సహజంగా ఉంది. నేను ఇటువంటి భావనతోనే స్టైల్ ను చూస్తాను, నేను అలాగే జీవిస్తాను. కొంతకాలం నుండి నేను రోన్ దుస్తులు ధరిస్తున్నాను మరియు ఇప్పుడు నాకు నేనే అనిపించాను. మరొకవైపు, షాపర్స్ స్టాప్ చిన్నప్పటి నుండి నా జీవితములో ఒక భాగము అయింది. నేను ఇక్కడ షాపింగ్ చేస్తూనే పెరిగాను. అందుకే ఈ ప్రయాణము, భాగస్వామ్యము నాకు చాలా ఆనందంగా




మరియు వ్యక్తిగతంగా అనిపిస్తోంది. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు, రోన్ ఏడబ్ల్యూ'25 కలెక్షన్ మీ స్టైల్ ను ధృఢంగా ఉంచుతుంది. శుక్రవారం క్లబ్ వైబ్స్ కోసం, ప్రీమియం షర్ట్స్, ఫ్లాట్-నిట్ పోలోస్, డెనిమ్ వాషెస్ ట్రౌజర్స్ గురించి ఆలోచించండి, ఇవి పగటిపూట వ్యాపార కార్యకలాపాలకు రాత్రి పూట సంబరాలకు పనికి వస్తాయి. సూర్యుడి అస్తమించినప్పుడు, విలాసవంతమైన, బంగారు-కాంతులీనే బట్టలు సాహసోపేతమైన ఆకృతులతో రోన్ ముందుకు వస్తుంది, ఎందుకంటే స్పాట్?లైట్ మిమ్మల్ని కనుగొనడమే కాదు, మీరు దానిని సొంతం చేసుకుంటారు. ఈ సందర్భము, సంగీతము, ఫోటో ఓపీలు , స్టైల్ తో షాపర్స్ కు ప్రేరణ కలిగిస్తూ ఫ్యాషన్ కు జరిగిన ఒక నిజమైన వేడుక. కొత్త రోన్ కలెక్షన్ షాపర్స్ స్టాప్ దుకాణాలలో ఆన్లైన్ లో ఇప్పుడు అందుబాటులో ఉంది అని తెలిపారు.

# విద్యార్థులు విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

-గురుకుల, కేజీబీవీ పాఠశాలలో మొబైల్ వాడకంపై అవగాహన కార్యక్రమం

-చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య:** విద్యార్థులు విద్య పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అజయ్ భార్గవ్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాల, కస్తూర్బా స్కూల్ లలో "యువ వికాస్" కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా సభ్యులు ఎర్రమంద శ్రీనివాస్, పూర్ణ శశికాంత్ మోటివేషనల్ డ్రగ్స్, అధికంగా మొబైల్ వాడకంపై అవేర్నెస్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ భార్గవ్ పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల పేరును, ఉపాధ్యాయుల గౌరవాన్ని నిలబెట్టి దేశ అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు. అనంతరం లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల అభ్యుదయ మానస పుత్రిక కార్యక్రమం,యువ వికాస్, కార్యక్రమంలో భాగంగా మోటివేషన్ స్పీకర్ ఎర్రమద శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, లక్ష్యసాధనపై ప్రేరణత్మక ఉపన్యాసాలు అందించడంతోపాటు, వారితో ప్రత్యేకంగా ఇంట్రడక్షన్ నిర్వహించి వారి సందేహాలను నివృతి చేశారు. మోటివేషనల్ స్పీకర్ పూర్ణ శశికాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ, సమయం, విలువ, కష్టపడి చదివి అలవాటు, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడం, టీం వర్క్ ప్రాధాన్యత గురించి విద్యార్థులను ప్రేరేపించారు. నేటి యువతలోని శక్తి సద్వినియోగం అవ్వాలి అని అన్నారు. ప్రతి విద్యార్థి లీడర్షిప్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీ వినియోగం, సర్వీస్ మైండ్ సెట్ వంటి అంశాలపై విద్యార్థులను దృఢంగా ముందుకు నడిపేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో




లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాషా, కోశాధికారి సిల్వేరు మంగయ్య, ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, జిల్లా సభ్యులు గోశిక కరుణాకర్, కటకం ప్రశాంత్, దాచేపల్లి శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ చారి, సంపూర్ణ చారి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోయాజ్ సిల్వర్ జ్యూవెలరీ ప్రారంభించిన సినీ నటి భాగ్యశ్రీ బోర్స్

**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యూవెలరీ స్టోర్ గోయాజ్ ఇప్పుడు తెలంగాణ ఖమ్మం లో దాని 14వ స్టోర్‌ను అభినేత్రి మిస్ భాగ్యశ్రీ బోర్స్ చేతుల ద్వారా ప్రారంభించబడింది గోయాజ్ సిల్వర్ జ్యూవెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41 కి ప్రముఖ నటీమణి మిస్ భాగ్యశ్రీ బోర్స్ ప్రారంభించారు. ఈ స్టోర్ లగ్జరీ సంపదకు ప్రతీకగా ఉంది.ఇక్కడ సిల్వర్ జ్యూవెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది.మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది.లగ్జరీ సిల్వర్ జ్యూవెలరీ షాపింగ్ గమ్యం గోయాజ్ సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది. రూ 1,00,000 విలువైన సిల్వర్ జ్యూవెలరీ కొనుగోలు చేస్తే రూ.50,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యూవెలరీ ఉచితంగా అందుతుంది. రూ.50,000 విలువైన సిల్వర్ జ్యూవెలరీ కొనుగోలు చేస్తే రూ.25,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యూవెలరీ ఉచితంగా అందుతుంది.25,000 విలువైన సిల్వర్ జ్యూవెలరీ కొనుగోలు చేస్తే 12,500 విలువైన సిల్వర్ జ్యూవెలరీ ఉచితంగా అందుతుంది గోయాజ్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యూవెలరీ బ్రాండ్‌ను అనుభవించండి.



## నల్గొండలో బజాజ్ షోరూం ప్రారంభం

కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ సెప్టెంబర్ 13 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో గల ఎల్వి పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం బజాజ్ షోరూం ను కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు మరియు భవనాల శాఖ మాత్యులు ప్రారంభించి మాట్లాడారు ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఇతరత్రా పరికరాలు నాణ్యమైన చౌక ధరలకు లభించును అని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో షోరూం యజమాని సోమిరెడ్డి, బజాజ్ యజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు దిల్కుష్ నగర్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాదయాత్ర...

యుగంధర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 13 (ప్రభాత సూర్య) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు నేడు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ లోని దిల్కుష్ నగర్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించినట్లు ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన మహిళా విభాగం, కార్మిక విభాగం, విద్యార్థి విభాగం తదితర విభాగాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరు కావలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి కోరారు.

## ఆర్ కృష్ణయ్య కు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాత సూర్య) :**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని వారి కార్యాలయంలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడని అన్నారు. ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

## అలరించిన వారాంతపూ సాంస్కృతిక కార్యక్రమాలు...





**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం నీ వారాంతపూ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆత్మకల్ప ఇంసెంబ్లీ శ్రీమతి మరియు శ్రీ దేవి గిరీష్ చంద్ర శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగపూజ, గణేశా స్తుతి, కృష్ణ శబ్దం, నటేశ కౌతం, బృందావన నిలయే,శివాష్టకం, దశావతార శబ్దం , ధనశ్రీ తిల్లాన మొదలైన అంశాలను కుమారి ఆత్మిక గిరీష్ చంద్ర , సహస్ర దేవి, భవిష్య, తన్వి, కమలిక, స్నేహిక మొదలైన వారు ప్రదర్శించారు .

## బిట్టు అండాలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్



**నారాయణపురం, సెప్టెంబర్ 13( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు సత్యనారాయణ మాతృమూర్తి బిట్టు అండాలు పరమపదించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి... ఆమె అకాల మరణం పట్ల చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాసమల్ల యాదయ్య, మైలారం రాములు, చెక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు రెండు పెన్షన్లు

-తెలంగాణలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అటు పెన్షన్లు ఇటు జిపిఎఫ్ నిలిపివేత బాధాకరం

-ఈ మనోవేదనతో రాష్ట్రవ్యాప్తంగా 15 మంది ఆత్మహత్య

-ఇదేక్కడి పాలనా ? దేశంలో ఎక్కడా లేదు

-తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం ఎన్ఎస్పి క్వార్టర్స్ లో తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య నాయకుల సమావేశం కుక్క సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య పాల్గొని మాట్లాడుతూ తమ జీవితంలో విలువైన సమయాన్ని ఉద్యోగరీత్యా ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటంతో పాటు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం చలించడం లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. తమ జీవిత చరమాంకంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమ వేతనల నుండి దాచుకున్న జిపిఎఫ్ సొమ్మును కానీ పెన్షన్ సొమ్మును గానీ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ పాలకులు ఇవ్వడం లేదని బత్తుల సోమయ్య మండిపడ్డారు. రకరకాల అవసరాల నిమిత్తం ఉద్యోగ ప్రస్థానంలో తీసుకున్న వివిధ రుణాలకు సంబంధించిన డబ్బులు ప్రస్తుతం ఈఎంఐ రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ విధమైన పరిస్థితుల నేపథ్యంలో అటు జిపిఎఫ్ ఇటు పెన్షన్లు రాక పదవీ విరమణ చెందిన ఉద్యోగులు ఇంటి నిర్మాణాల కోసం తీసుకున్న బ్యాంకు రుణాలు వ్యక్తిగత లోన్లు పిల్లల చదువుల కోసం తీసుకున్న రుణాలు పిల్లల పెళ్లిళ్ల కోసం చేసిన అప్పులు చెల్లించలేక వారి ఒత్తిళ్లు భరించలేక కొంత మంది ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. మరి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఎన్నో రకాల జబ్బులు వస్తున్నాయి. వాటి నుండి విముక్తి పొందడానికి మందులకైనా ఆపరేషన్ లకైన జిపిఎఫ్ డబ్బులో నుండి చెల్లిస్తేనే కదా వారు విముక్తి పొందేది. జీవితకాలం శ్రమపడి కూడా పెట్టుకున్న సొమ్మును ఆపదకు అవసరానికి ఇవ్వరు. రావలసిన సొమ్ము నాకు నా పిల్లలకు ఉపయోగపడలేదని మనోవేదనతో చనిపోయిన తర్వాత ఎవరికి ఇస్తారు. సీఎం ఆత్మ పరిశీలన చేసుకోండని అన్నారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణ అమరవీరుల ఆత్మబలి దానాలు ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తూ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అసలు వారి త్యాగాలను గుర్తించకపోవడాన్ని భరించలేక అమరవీరుల ఆత్మలు కూడా ఘోషిస్తున్నాయి. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన అమరవీరుల కుటుంబాలను ఉద్యమకారులను ఆదుకుంటామని హామీలు గుప్పించింది. దీన్ని నమ్మిన అధికారంలోకి వచ్చేలాగా కృషి చేశారు. కానీ రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారుల ఊసే ఎత్తకుండా వారి సామ్రాజ్యాలను విస్తృత పరుచుకుంటున్నారు. దీనిలో భాగంగానే వారి ఆర్థిక స్వలాభాల కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో మూసి సుందరి కరణ పేరుతో రీజనల్ రింగ్ రోడ్డు



పేరుతో అందాల పోటీల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి ప్రజాధనాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకుని భగభగ మండుతున్న మంటలో మాడి రాష్ట్రాన్ని సాధించిన వారికి కానీ 30 - 40 సంవత్సరాలపాటు ప్రభుత్వానికి, సమాజానికి సేవలు అందించి పదవీ విరమణ చేసిన పెన్షన్దారులకు వారు దాచుకున్న సొమ్మును పెన్షన్ను ఇవ్వడానికి రాష్ట్ర బడ్జెట్లో నుండి కొంతైనా కేటాయించలేరా అని ప్రశ్నించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇటు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని సోమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పాలకుర్తి కృష్ణ అంబాల రామారావు తునికి పాటి చారి కుక్క సత్యం జంపాని అంజయ్య, బోలికొండ పాపయ్య చాగంటి ప్రసాద్ అంగిడి బిక్షం షేక్ ఫక్రుద్దీన్ కాలింగ్ గురవయ్య భువనగిరి నరసింహారావు కుర్రి ముత్తయ్య ఉల్లోజు వెంకన్న రాయగూడెం వెంకటేశ్వర్లు నేలపట్ల వీరబాబు టి గోవిందు రామ్మూర్తి మంగీలాల్ జయమ్మ రాజేష్ నాయక్ వడ్డే బోయిన వెంకటేశ్వర్లు కొత్త వెంకటరెడ్డి ఉల్లంగి పద్మ, శ్రీలక్ష్మి బత్తుల సుమతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న దాన్యం లారీ పట్టివేత..

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి** వనపర్తి జిల్లా రైస్ మిల్లులకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుంచి దాన్యం కొనుగోలు చేసి వారికి మిల్లింగ్ చేయడానికి అప్పగిస్తే కొంతమంది రైస్ మిల్ యజమానులు దాన్యమును పక్కదారి పట్టించి కోట్లు గడిస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారుల పనితీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తే వారిపై కఠినంగా శిక్షించాలని, అంతేకాకుండా ఆ రైస్ మిల్లు బ్లాక్ లీస్టులో పెట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో కుమ్మక్కై వనపర్తి జిల్లా వ్యాప్తంగా కోట్ల రూపాయల ధాన్యం బయట మార్కెట్ కు వెళ్ళిపోయింది. ఈ ధాన్యం స్థానంలో పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసి దానిని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు. ధాన్యాన్ని బయట మార్కెట్లో 3500 రూపాయలకు అమ్మకాలు జరిపి, 2 వేల 800 కు పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు. గత గులాబీ ప్రభుత్వం నుంచి, కాంగ్రెస్ ప్రభుత్వం వరకు పెద్ద ఎత్తున రైస్ మిల్లులకు కేటాయించిన దాన్యం పక్కదారి పడుతుంది. శుక్రవారం అర్ధరాత్రి వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వైశాఖ పురం గ్రామం నుంచి విమల ఇండస్ట్రీస్ యజమాని అక్రమంగా ధాన్యం కర్ణాటక రాష్ట్రం రాయచూరు కు తరలిస్తుండగా గ్రామస్తులు ధాన్యం ఉన్న లారీని పట్టుకొని పోలీసులు సమాచారం తెలియజేశారు. ఈ ధాన్యమునకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు,వే బిల్లులు లేకపోవడంతో డ్రైవర్, క్లీనర్లు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ లారీల్లో 384 ధాన్యం బస్తాలు 288 క్వింటాల వరకు ధాన్యం బస్తాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ అధికారులు అవినీతికి చోటు కల్పించకుండా, అక్రమంగా ధాన్యమును తరలిస్తున్న రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు చేసి, పలువురు డిమాండ్ చేస్తున్నారు.. ఈ విషయంపై స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డిని వివరణ కోరగా, శుక్రవారం రాత్రిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న దాన్యం లారిని స్థానికులు సమాచారం తెలిపితే పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామని వెల్లడించారు, ఈ విషయంపై పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు




సమాచారం ఇవ్వడం జరిగిందని, వారి ఆధ్వర్యంలో పంచనామా చేయడం జరుగుతుందని వాళ్లు ఫిర్యాదు చేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ వేడుకలు

మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు



**మర్రిగూడ ప్రభాత సూర్య 13**మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో ఈ ఏడాది కూడా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గొప్ప సాయుధ పోరాట అమరవీరులు కామ్రేడ్ మామిళ్ళ లింగయ్య , కామ్రేడ్ ఎలిమినేటి రాంరెడ్డి స్థూపాలకు పూలమాలలు అర్పించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈదుల బిక్షం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమర వీరుల త్యాగానికి పూర్ణ గౌరవం చేకూర్చారు. సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ, "తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును, రజాకార్ల అరాచక పాలనను కూల్చి పడ్డ ఘన సమరయోధుల సంకల్పం మరియు త్యాగమే ఈ ఉద్యమానికి ప్రాణసారమైనది. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వేలాది అమరులయ్యారు. వారి స్ఫూర్తిని నిలుపుకొని, ఆశయాలను కొనసాగిస్తూ, భావితరాలకు ఈ గొప్ప చరిత్రను తెలియజెప్పడం మన బాధ్యత" అని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులు మావిళ్ళ లక్ష్మయ్య మామిళ్ళ మల్లేష్ మామిళ్ళ వెంకటేష్ మామిళ్ళ అనిల్ మామిళ్ళ శ్రీనివాస్ ఎలిమినేటి కార్తీక్ రెడ్డి ఎలిమినేటి మధుకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్కుల అంజయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు అలవాల నరసింహ,తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, జిల్లా నాయకులు బాలకిషన్, కొట్టం యాదయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి శిరసావాడ నరసింహ, కాగు సత్తయ్య, బత్తుల నరసింహ, శేఖరు తదితర ప్రముఖ నాయకులు పాల్గొని సాయుధ పోరాట త్యాగాలను స్మరించారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా 2 వసారి ఎన్నికైన బజ్జూరి రమణారెడ్డి

**ఖమ్మం ( సూర్య ప్రతినిది)** టీఎన్జీవోస్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయింటినెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బజ్జూరి రమణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా సోమపొంగు శ్రీనివాస్ ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నికయ్యారు. శనివారం జిల్లా యూనియన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు కొణిదెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాత కమిటీని రద్దుచేసి కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి టౌన్ ప్రెసిడెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా బెజ్జంకి ప్రభాకరాచారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. వివిధ మండలాల్లో గల ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ డివిజన్ల నుంచి విరివిగా పాల్గొన్న సిబ్బంది అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఏలూరు శ్రీనివాసరావు పాల్గొని ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ కి ఎలాంటి చిన్న సమస్య ఎదురైన టీజెఈ జేఏసీ ఎప్పుడు వెన్నంటే ఉంటుందని ఈ సభాముఖంగా తెలియజేశారు. అదే విధంగా సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగినది. నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. జిల్లా



అధ్యక్షులు గా బజ్జూరి రమణారెడ్డి అసోసియేట్ అధ్యక్షులు తక్కెపాండా సురేష్ ఉపాధ్యక్షులుగా దాసరి వాసు దేవరాజు ఉపాధ్యక్షులు 2 గా షర్టు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు 3 గా గుంజలూరి ఉమ శ్రీ ప్రధాన కార్యదర్శిగా సోమపొంగు శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా ఎం నరసింహారావు సహాయ కార్యదర్శి 2 గా కె అర్జున్ సహాయ కార్యదర్శి 3 గా మహబూబి కోశాధికారిగా ఈశ్వర బహదూర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాటి మల్లారెడ్డి పబ్లిసిటీ సెక్రటరీగా సైదులు స్పోర్ట్స్ సెక్రటరీగా భాష ఆఫీస్ సెక్రటరీగా కోసూరి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ గోరికల రాంబాబు గోగుల చార్లెస్ ఆమర్లపూడి ఆనందరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ల

## కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలి పై దాడిచేసి సందీప్ మహారాజ్. .


**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలు రేకమ్మ తెలియ చేసిన సమాచారం ప్రకారం ఆలయనిర్మాణ సమయం నుండి ఆలయం లోపల పరిసర ప్రాంతంలో పూజసామాగ్రి షాప్ తాను నిర్వహించడం జరుగుతుందని, గత కొంత కాలంగా ఆలయంలో




జరుగుతున్న అవకతవకాల పై హుండీ ఆదాయం విషయంలో జరిగిన అవకతవకాల పై ఈమధ్య కాలంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి కోర్టు ద్వారా ఇంజెంక్షన్ ఆదేశాలు పొందడం జరిగిందని. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ నిన్న సందీప్ మహారాజ్ అనే వ్యక్తి ఆయన అనుచరులతో ఆలయానికి సంబందించిన అకౌంట్ కు సంబందించిన బ్యానర్లను చింపడం తో పాటు ఈరోజు సందీప్ మహారాజ్ అతని అనుచరులు కటిక సాయి, శివరాజ్ ముదిరాజ్ లు మహిళ అనికూడా చూడకుండా అసభ్య పదజాలం తో నన్ను తిడుతూ దాడిచేయడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని రేకమ్మ తెలియజేసారు. .

## అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు





**తుర్కయంజాల్,సెప్టెంబర్ 13, ప్రభాత సూర్య:** అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ పరిధిలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ శ్మశాన వాటికలో అక్రమంగా చెట్లను నరికిన ఎస్. లక్ష్మయ్య,ఎస్. మల్లయ్య లకు మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత రూ. 15000 ల రూపాయలు జరిమానా విధించారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగిన తమ దృష్టికి తీసుకురావాలి ఆమె సూచించారు. ఈ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సురేష్, జవాన్ మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత



**చౌటుప్పల్. సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య** :యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామ పరిధిలో ఆందోల్ మైసమ్మ గుడి వద్ద శనివారం ఉదయం 5 గంటల సమయంలో పెట్రోలింగ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా పశువులను తరలించే వాహనాన్ని చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం... శనివారం ఉదయం ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 11 యూడి 5600 నెంబర్ గల వాహనాన్ని అనుమానంతో ఆపి తనిఖీ నిర్వహించగా అందులో అక్రమంగా కబేళాకు తరలిస్తున్న 19 ఆవులు,35 ఎద్దులను గుర్తించినట్లు తెలిపారు. వాహనం డ్రైవర్ ఆమనగల్ మేడిగడ్డ తండాకు చెందిన నేనావత్ భాస్కర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా హైదరాబాదులోని సైదాబాద్ సింగరేణి కాలనీ చెందిన నేనావత్ నరేందర్ అను వ్యాపారి సూచనల మేరకు పశువులను రాజమండ్రి సంతలో కొనుగోలు చేసి హైదరాబాద్ బహదూర్ పుర కబేళాకు తరలిస్తున్నట్లు వాహన డ్రైవర్ ఒప్పుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## బచ్పన్ పాఠశాల విద్యార్థులకు మట్టి పాత్రల పరిచయం





**చౌటుప్పల్.సెప్టెంబర్ 13. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బచ్పన్ పాఠశాల విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో తంగడపల్లి గ్రామంలోని మట్టి పాత్రలను తయారుచేసే కుటీర కేంద్రాలను శనివారం సందర్శించారు. మట్టి పాత్రలు తయారు చేసే విధానాన్ని తయారీదారులను అడిగి తెలుసుకున్నారు. చిట్టి చేతులతో మట్టినీ పిసికి కుమ్మరి చక్రంపై పాత్రలను ఎలా తయారు చేస్తారో స్వయంగా తెలుసుకున్నారు. మట్టి కుండలో వండిన వంటలు ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తాయో తయారీదారులు విద్యార్థులకు తెలిపారు. మట్టి పాత్రలలో వండిన వంటలు, మట్టితో తయారు చేసిన కుండలోని నీళ్లు మనిషికి ఎలాంటి ఆరోగ్యాన్ని అందిస్తాయో విద్యార్థులకు ప్రిన్సిపల్ ఏ హిమబిందు రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సామయాదిరెడ్డి, ప్రిన్సిపల్ ఎడ్ల హిమబిందు రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీప్పరు బస్సు డి తృటిలో తప్పిన పెను ప్రమాదం

స్పీడ్ మించి నడుపుతున్న టిప్పర్ డ్రైవర్లు

బాధ్యులెవరు బాధ్యత ఎవరిది?

సంబంధిత అధికారులు టిప్పర్ల పైన టిప్పర్ డ్రైవర్ల పైన చర్యలు తీసుకోవాలి








**మర్రిగూడ ప్రభాతసూర్య 13** నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలం, శివన్న గూడెం యూనియన్ బ్యాంక్ మూలమలుపు దగ్గర ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. రిజర్వాయర్ ప్రాంతానికి చెందిన ఓ టిప్పర్, అధిక వేగంతో (ఓవర్ స్పీడ్)తో ముంచుకొస్తూ చండూర్ మాల్ 0109 బస్సును ఢీ కొట్టింది. దురదృష్టవశాత్తు, అయితే ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఎవరికీ శారీరకంగా గాయాలు కాలేకపోయిన సంఘటన గమనార్హం. ప్రయాణికులు అందరూ ఘటనా స్థలంలో భయాందోళన చెందుతూ ఊపిరి పీల్చుకోవడం జరిగింది. గ్రామస్థులు ఈ ప్రమాదానికి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ముఖ్యంగా రిజర్వాయర్ ప్రాంతానికి సంబంధించిన టిప్పర్లు ఓవర్ స్పీడ్తో ప్రమాదాన్ని సృష్టిస్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు దీనిపై తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల భద్రతను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు. అంతేగాక, టిప్పర్ డ్రైవర్లపై నియమాల పాటింపును కఠినంగా పరిశీలించాల్సిన ఆవశ్యకతను ప్రజలు విన్నవిస్తున్నారు.

# సింగిల్ డిజిట్ శిక్షలేనా ?

-మొదటిపేజీ తరువాయి

(ఎన్‌డీపీఎల్), డ్రగ్స్ ముడిసరుకు తయారీ, కేసుల పురోగతి, శిక్షల నిష్పత్తి, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలపై ఆయన సుదీర్ఘంగా ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన యంత్రాంగం మంత్రి అడిగిన ప్రశ్నలకు మాత్రం నీళ్లు నమిలినట్టు తెలిసింది. అవసరమైతే ఆబ్కారీ పోలీసులకు కూడా డెడికేటెడ్ ఆయుధాలను ఇస్తామని, అక్రమ మద్యం వ్యవహారాలు, గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎలాంటి విధానం అమల్లో ఉంది? అనే అంశాలపై అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**మనమెందుకు బ్రాండింగ్ చేయకూడదు?**

'గోవాలో పెన్నీ, మధ్యప్రదేశ్‌లో మహువా (ఇప్పసారా)ను బ్రాండింగ్ చేసి అమ్ముతారు. మన రాష్ట్రంలో కూడా ఈత, తాటి కల్లును బాట్లింగ్ చేసి విక్రయిస్తే గీత కార్మికులకు ఉపాధి పెరుగుతుంది. కల్తీ కల్లు నివారించొచ్చు. రాష్ట్రంలో టాడీ నేచురల్ బ్రూవరీ ఏర్పాటుపై అధ్యయనం చేయండి.
నివేదిక ఇస్తే సీఎంతో మాట్లాడతా.'అని మంత్రి జూపల్లి చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న నల్లబెల్లాన్ని వృథాగా పారబోయకుండా రైతులకు విక్రయించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి జూపల్లి సూచించారు. ఎన్‌డీపీఎల్ మద్యాన్ని కూడా ధ్వంసం చేయకుండా, నాణ్యతను పరీక్షించి తిరిగి విక్రయించేందుకు గల అవకాశాలను కూడా



అధ్యయనం చేయాలని చెప్పారు.

**సమన్వయం ముఖ్యం**

చర్లపల్లిలోని రసాయనిక పరిశ్రమలో డ్రగ్స్‌కు అవసరమైన రసాయనాలు తయారు చేస్తుంటే ఎందుకు నిఘా వర్గాలు గుర్తించలేకపోయాయని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. నేరాల నియంత్రణకు ఇతర రాష్ట్రాల అధికారులతో సమన్వయం ముఖ్యమని సూచించారు. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో కింగ్‌పిన్‌లను గుర్తించి వారిపై పీడీ యాక్టులను నమోదు చేయాలని, పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న డ్రగ్స్, సింథటిక్ డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రించాలని ఆదేశించారు.
ఈ సమీక్ష సమావేశంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, కమిషనర్ సి.హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం, అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖుర్షీలతో పాటు అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# రేయింబవళ్లు.. రైతుల క్యూ!

హైదరాబాద్

రాష్ట్రంలో యూరియా పంపిణీ పోలీసుల చేతుల్లోకి వెళ్తోంది. పంటల అదును దాటిపోతోందన్న బాధతో రైతు వేదికల ముందు యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు.. ఎలాగైనా యూరియా దక్కించుకోవాలన్న ఆశతో పరస్పరం దాడులకు దిగుతున్నారు. దీంతో చాలాచోట్ల రైతులను అదుపు చేసేందుకు సాయుధ పోలీసులను మోహరిస్తున్నారు. వ్యవసాయ సహకార సొసైటీలకు వస్తున్న యూరియా తక్కువగా ఉండటం, రైతులు అధిక సంఖ్యలో లైన్లలో వేచిచూస్తుండటంతో అధికారులు టోకెన్ల పంపిణీకి జంకుతున్నారు. ఆ బాధ్యతను కూడా పోలీసులకే అప్పగిస్తున్నారు.

**తరుముతున్న కాలం..**

రాష్ట్రంలో వానాకాలం వరి పంట చాలా జిల్లాల్లో పొట్టదశకు వచ్చింది. గింజ గట్టి పడేందుకు, మొక్కకు బలాన్నిచ్చేందుకు ఇప్పుడు యూరియా వాడకం అత్యవసరం. అదును తప్పితే యూరియా వేసినా ఉపయోగం ఉండదు. దీంతో రైతులు సొసైటీ ఆఫీసులు, యూరియా దుకాణాల ముందు రాత్రి పగలు పడిగాపులు పడుతున్నారు.
రాష్ట్రంలోని 500 రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ జరుపుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. దీంతో ఆయా క్లస్టర్ల పరిధిలోని గ్రామాల ప్రజలంతా ఉదయాన్నే రైతు వేదికల వద్దకు వచ్చి లైన్లల్లో నిలబడుతున్న దృశ్యాలు దాదాపు అన్ని జిల్లాల్లో కనిపిస్తున్నాయి. మరినాట్లు ముందుగా పడే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మలిదశ యూరియా వాడకం కోసం రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి.
'అదును తప్పుతోంది.. ఒక్క బస్తా అయినా ఇప్పించండి'అని కామారెడ్డి, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, జగిత్యాల మొదలైన జిల్లాల రైతులు అధికారులను ప్రాధేయపడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. యూరియా కొరత లేకుండా కేంద్రంతో మాట్లాడి తెప్పిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రోజూ ప్రకటనలు ఇస్తున్నా.. వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

**ఉన్నది 23 వేల మెట్రిక్ టన్నులే..**

రాష్ట్రానికి కేంద్రం నుంచి వస్తున్న యూరియా ఏ రోజుకు ఆరోజే అన్నట్లుగా అయిపోతోంది. నిల్వ లేకుండా డిమాండ్‌కు అనుగుణంగా వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు యూరియాను ఆయా జిల్లాల్లో డిమాండ్ అధికంగా ఉన్న మండలాలకు పంపిస్తున్నారు.



రైల్వే వ్యాగన్ల ద్వారా ప్రతిరోజు 5 వేల టన్నులకు తగ్గకుండా యూరియాను కేంద్రం నుంచి తెప్పిస్తున్నా.. అది ఏమూలకు సరిపోవడం లేదు. శనివారం ఉదయం 10 గంటలకు రాష్ట్రంలో 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు మాత్రమే ఉన్నాయి. అందులో సొసైటీల వద్ద 6 వేల మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద 7 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. ఉదయం దుకాణాలు తెరిచిన వెంటనే టోకెన్ల ప్రకారం ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఈ నిల్వల్లో 70 శాతం వరకు పంపిణీ చేసి, మిగతా నిల్వను మరుసటి రోజు కోసం దాచిపెడుతున్నారు. మార్క్‌ఫెడ్ గోదాముల్లో ఉన్న 10 వేల మెట్రిక్ టన్నులను ఆచితూచి పంపిస్తున్నారు. వీటికి తోడు ఆ రోజు వచ్చే రైల్వే వ్యాగన్ల లోడ్ మీదనే వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ ఆధారపడుతోంది.

**సరఫరా చేసింది 7 లక్షల టన్నులు..**

రాష్ట్రంలో ఈ వానకాలం సీజన్‌లో ఇప్పటివరకు సరఫరా చేసిన యూరియా 7 లక్షల మెట్రిక్ టన్నులు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేయగా, ఒక లక్ష ఎకరాలు తక్కువగా అంచనాలో 98 శాతం మేర సాగయ్యాయి. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సాగు విస్తీర్ణం ఉన్నది ఈ సీజన్‌లోనే. ఇందులో యూరియా అత్యధికంగా వినియోగించే వరి ఏకంగా వ్యవసాయ శాఖ అంచనాలకు మించి 104 శాతం సాగైంది. 65.52 లక్షల ఎకరాల్లో వరి పంట సాగుచేశారు. మొక్కజొన్న కూడా అంచనాకు మించి 122 శాతం.. అంటే 6.36 లక్షల ఎకరాల్లో సాగైంది. పత్తి 45.76 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ మూడు పంటలకే కాకుండా ఉద్యాన పంటలకు కూడా యూరియా వినియోగం అధికంగా ఉండడంతో రైతులకు ఈ పరిస్థితి తలెత్తింది. గత సంవత్సరం కన్నా దాదాపు 10 లక్షల ఎకరాలు పంటల విస్తీర్ణం పెరగ్గా, యూరియా కేటాయింపులు మాత్రం తగ్గాయి. ఈ నెలాఖరు వరకు 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రావాల్సి ఉండగా, ఇప్పటివరకు వచ్చింది 7 లక్షల మెట్రిక్ టన్నులే. కనీసం మరో 2 లక్షల మెట్రిక్ టన్నులు వెంటనే వస్తే తప్ప రైతులకు బాధలు తప్పవు. అదును తప్పిపోయిన తరువాత యూరియా వచ్చినా ఉపయోగం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఏప్రిల్ నెల నుంచే యూరియా విక్రయంలో రేషన్ పద్ధతి పాటించేలా చేయడంలో విఫలమైన అధికార యంత్రాంగం.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తోంది. దీంతో సామాన్య చిన్న, సన్నకారు రైతులు ఒక్కో యూరియా బస్తా కోసం పడిగాపులు పడుతున్నారు.

# గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్**

హైదరాబాద్

గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వానికి స్పష్టత లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యువతకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని, యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ దీక్షకు దిగకముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. ఈ మేరకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వానికి రాంచందర్‌రావు విజ్ఞప్తి చేశారు.



## కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...
"కృష్ణా జలాల్లో తెలంగాణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట, కరవు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప వేరే గత్యంతరం లేదనే విషయాన్ని ట్రైబ్యునల్ దృష్టికి బలంగా తీసుకెళ్లాలి.
నదీజలాల వాటాల పంపిణీ, సహజ న్యాయసూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కృష్ణాలో 904 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. అందుకనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలి.
ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించతలపెట్టిన, అసంపూర్తిగా ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రైబ్యునల్ ముందుంచాలి.
పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన న్యాయమైన వాటాలను సాధించకపోగా... ఏపీకి 512 టీఎంసీలను కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసింది.
పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ నాటి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి కారణంగా ఏపీ కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిన విషయాన్ని ట్రైబ్యునల్‌కు వివరించాలి. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోలేదు.
శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండకముందే... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 10 టీఎంసీల నీటిని ఇతర బేసిన్లకు తరలిస్తోంది. ఇందుకోసం కాలువల సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. పట్టిసీమ తదితర ప్రాజెక్టుల నుంచి సైతం ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న తీరును ఆధారాలతో సహా ట్రైబ్యునల్‌కు నివేదించాలి" అని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.
బూర్గుల నిబద్ధత నేటితరానికి ఆదర్శం: సీఎం
ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బహుభాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆదివారం బూర్గుల వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి బూర్గుల చట్టబద్ధత కల్పించి భూ సంస్కరణలకు నాంది పలికారన్నారు.


## భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైంది

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**

హైదరాబాద్

తెలంగాణలో కేసీఆర్ కుటుంబ రాజకీయ శకం ముగిసిందని, భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి భాజపాతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుందని, అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అధ్యక్షతన ఇందిరాభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'మోదీ మెప్పు పొంది కాళేశ్వరం విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా కేటీఆర్, హరీశ్‌రావులు రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అన్నారు. మరిన్ని రోజులైనా ఎందుకు మౌనంగా ఉన్నారు? పార్టీ ఫిరాయింపుల అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది. కాంగ్రెస్‌లో యువతకు అవకాశాలు రావడానికి రాహుల్‌గాంధీనే కారణం. ఆయన ప్రధానమంత్రి కావడమే ఎజెండాగా యువజన కాంగ్రెస్ పని చేయాలి' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, నాయకులు కోట నీలిమ, రోహిన్‌రెడ్డి, సామ రాంమోహన్‌రెడ్డి, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను మ్యానిపులేట్ చేయలేరని చెప్పలేం



-మొదటిపేజీ తరువాయి

ఎస్ఐఆర్ పేరుతో ఈసీ పరిధి అతిక్రమణ..
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం తన పరిధిని దాటి వ్యవహరించిందని అశోక్ లావాసా అభిప్రాయపడ్డారు. ఎన్నికల సంఘం చరిత్రలోనే ఇది అత్యంత వివాదాస్పద అంశమని తెలిపారు. ఓటర్ల జాబితాలో స్థానం కోసం పౌరసత్వాన్ని రుజువు చేసుకోవాలని పౌరులపై బాధ్యతలను వేయడం ఇదే తొలిసారి అన్నారు. గతంలో గుర్తింపు, పుట్టిన తేదీ, నివాస ధ్రువీకరణ పత్రాలు ఇస్తే ఓటరుగా నమోదు చేసేవారని గుర్తుచేశారు.
దేశంలో పౌరసత్వం రుజువుకు ప్రభుత్వం ఎలాంటి ధ్రువీకరణ పత్రం ఇవ్వదని.. పాస్‌పోర్టు కూడా ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డుల తరహాలో పౌరసత్వ రుజువు కాదని తెలిపారు. కొత్తగా దేశ పౌరసత్వాన్ని స్వీకరించే వారికే అలాంటి పత్రాలు ఇస్తుందని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రోడ్లపై నివసించే నిరాశ్రయులకు సైతం ఓటు హక్కు కల్పించడానికి నాటి కేంద్ర ఎన్నికల సంఘం తొలి కమిషనర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు.

**వారు ఓటు హక్కు కోల్పోతారు..**

ఎస్ఐఆర్ నిర్వహణ వెనుక ఉద్దేశం, పాటించిన సూత్రాలు, అమలుపరిచిన విధానంపై ఎన్నో సందేహాలు లేవనెత్తాయని అశోక్ లావాసా అన్నారు. అర్హులందరికీ ఓటర్ల జాబితాలో స్థానం కల్పిస్తామని, అనర్హులని తొలగిస్తామంటే ఎవరికీ అభ్యంతరం ఉండదని తెలిపారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియను చేపట్టడం, ముందస్తు ప్రకటన లేకుండా అకస్మాత్తుగా ఎస్ఐఆర్‌ను అమలు చేయటం వివాదాస్పదమైందని చెప్పారు. చివరిసారిగా 2003లో ఎస్ఐఆర్‌ను 8 నెలల్లో నిర్వహించగా, ఈసారి 90 రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో ఎన్నో ఇబ్బందులొచ్చాయని అన్నారు. దేశంలో పుట్టి ఎలాంటి భూమి లేని, బడికి వెళ్లని, ఎలాంటి ప్రభుత్వ పథకం కింద లబ్ధి పొందని వారు ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ నిర్దేశించిన 11 డాక్యుమెంట్లలో ఏదీ పౌరసత్వాన్ని ధ్రువీకరించదని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి అందరూ కలిసి పనిచేయాలని అశోక్ లావాసా పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలను సమాచార చట్టం పరి ధిలోకి తీసుకురావాలని కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పు అమలు కావడం లేదని, రాజకీయ పార్టీలన్నీ దీనికి వ్యతిరేకంగా ఉన్నాయని అశోక్ లావాసా విమర్శించారు.

# చంద్రుడిపైకి మీ పేరు!

చందమామ రావే.. జాబిల్లి రావే అని పాడుతుంటాం. జాబిల్లి ఎలాగూ మన దగ్గరకు రాదు. పోనీ చంద్రమండలం మీద అడుగుపెడదామన్నా అందరికీ సాధ్యం కాదు. భూమిని వదిలి వెళ్ళకుండానే చంద్రుని చుట్టూ ప్రయాణించాలనుకుంటున్నారా? అంతరిక్ష పరిశోధనలో తదుపరి పెద్ద ముందడుగు వేయడానికి సిద్ధమవుతున్న అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా.. సామాన్యులనూ భాగస్వాములను చేసేందుకు మరోసారి ఓ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. 2026 ఏప్రిల్‌లోగా ప్రారంభం కానున్న ఆర్టెమిస్%–%2 మిషన్ లో భాగంగా ఓరియన్ అంతరిక్ష పరిశోధన నౌకలో వ్యోమగాములు రీడ్ వైజ్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్ చంద్రుని చుట్టూ ప్రదక్షిణ చేయనున్నారు. వారితోపాటు ఓ మెమరీ కార్డు సైతం జాబిల్లిని చుట్టి రానుంది. ఈ మెమరీ కార్డ్‌లో చేర్చడానికి తమ పేర్లను సమర్పించాల్సిందిగా ప్రజలను నాసా ఆహ్వానిస్తోంది. చంద్రుడికో నూలుపోగు మాదిరిగా చంద్రుడి మీదకో 'పేరు' అన్నమాట. చరిత్రలో భాగం కావడానికి ఇది ఒక గొప్ప అవకాశం.

**డిజిటల్ బోర్డింగ్ పాస్**

ఆసక్తిగలవారు ఉచితంగా తమ పేరును జోడించి తక్షణమే డిజిటల్ 'బోర్డింగ్ పాస్' పొందగలిగేలా నాసా ఒక ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసింది. సేకరించిన పేర్లన్నీ ఓరియన్ లోపల ఇన్ స్టాల్ చేసే ఎస్‌డీ కార్డ్‌లో నిక్షిప్తం చేస్తారు. మొదటిసారిగా సిబ్బందితో కూడిన ఆర్టెమిస్ మిషన్ లో వ్యోమగాములతోపాటు మీ పేరూ జాబిల్లిని చుట్టి వస్తుందన్నమాట. సో, సరదాగా గుర్తిండిపోయేలా మీ పేరుతో డిజిటల్ బోర్డింగ్ పాస్ చేజిక్కించుకునేందుకు మీరూ దరఖాస్తు చేసుకోండి. చివరి తేదీ 2026 జనవరి 21. ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినప్పుడు సామాన్యులనూ భాగస్వాములను చేయడం నాసా ప్రత్యేకత.

**కీలకమైన అడుగు**

10 రోజుల పాటు సాగే ఈ ప్రయాణంలో నాసా కొత్త స్పేస్ లాంచ్ సిస్టమ్, ఓరియన్ అంతరిక్ష నౌక పనితీరును అధ్యయనం చేస్తారు. వ్యోమగాములు భూమి నుండి 2,30,000 మైళ్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించి.. తిరుగు ప్రయాణంలో చంద్రుని అవతలి వైపు చుట్టూ తిరుగుతారు. ఈ దశాబ్దం చివర్లో చంద్రుని ఉపరితలంపై వ్యోమగాములను దింపడం, అలాగే మానవులను అంగారక గ్రహానికి పంపాలన్న నాసా ప్రయత్నంలో ఇది ఒక కీలకమైన అడుగు.

# శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దాం

ఇంఫాల్, చురాచాంద్‌పూర్

ఘర్షణలతో చీలిపోయిన మణిపూర్‌ను శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దామని ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. హింసను వీడాలని అక్కడి గ్రూపులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం మణిపూర్ ప్రజల వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు. జాతుల ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో తొలిసారిగా శనివారం ఆయన పర్యటించారు. మణిపూర్‌లో రూ.8,500 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పలువురు బాధితులను పరామర్శించారు. అనంతరం ఇంఫాల్‌తోపాటు కుకీల ఆధిపత్యమున్న చురాచాంద్‌పూర్‌లో జరిగిన బహిరంగసభల్లో మాట్లాడారు. 'ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం మణిపూర్. దురదృష్టవశాత్తూ హింసవల్ల అందమైన రాష్ట్రంపై మరక పడింది. కొద్దిసేపటి కిందటే సహాయక శిబిరంలో బాధితులతో మాట్లాడా. వారితో మాట్లాడిన తర్వాత మణిపూర్‌లో సరికొత్త సూర్యోదయం చూస్తానన్న ఆశ, నమ్మకం కలిగాయి. అభివృద్ధికి శాంతి అత్యంత ముఖ్యం. గత 11 ఏళ్లలో ఈశాన్యంలో ఎన్నో ఘర్షణలను, వివాదాలను పరిష్కరించాం. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకుని అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల అనేక గ్రూపులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి శాంతి స్థాపన దిశగా సాగుతోంది. అన్ని గ్రూపులు.. శాంతి మార్గంలోకి వచ్చి కలలను సాకారం చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. కొండ, లోయ ప్రాంతాల్లోని ప్రజల మధ్య నమ్మకమనే గట్టి వారధిని నిర్మించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మదర్ ఇండియాకు మణిపూర్ రత్నం లాంటిదని, ఏ విధమైనా హింసనైనా ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు.

**అన్ని రకాలుగా సాయం**

హింస కారణంగా ఇళ్లు కోల్పోయిన వారి కోసం 7,000 ఇళ్లను నిర్మించేందుకు సహకరిస్తామని ప్రధాని తెలిపారు. ఇటీవలే రూ.3,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించామని, రూ.500 కోట్లను నిరాశ్రయులైన వారికోసం ఇవ్వనున్నామని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాల తర్వాతా మణిపూర్‌లోని కొండ ప్రాంతంలో ఒక్క వైద్య కళాశాలా ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక చురాచాంద్‌పూర్‌లో ఏర్పాటు చేశామని వివరించారు.

**బాధితులతో భేటీ**

ఘర్షణల కారణంగా నిరాశ్రయులైన మైతేయ్, కుకీ ప్రజలతో ఇంఫాల్‌లోని చారిత్రక కంగ్లా కోట కాంప్లెక్స్‌లో, చురాచాంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్‌లో ప్రధాని భేటీ అయ్యారు. రాష్ట్రంలో శాంతితోపాటు సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి వివరించారు. శరణార్థ శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి ప్రధానికి కానుకగా ఇచ్చింది.

**మిజోరంలో పర్యటన**




మిజోరాంలో శనివారం పర్యటించిన మోదీ, రూ.8,070 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కి.మీ. పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు ఈ లైన్‌లో ఉన్నాయి. లెంగ్‌పుయ్ విమానాశ్రయానికి మోదీ చేరుకున్నారు. ఆయిజోల్‌లో లమ్మువల్ మైదానంలో జరిగే సభలో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. ఆయిజోల్–దిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు.

**మోదీకి ఘన స్వాగతం**

మోదీ ఇంఫాల్ చేరుకున్న సమయంలో జోరు వాన కురిసింది. ఇంఫాల్ నుంచి చురాచాంద్‌పూర్‌కు ఆయన రోడ్డు మార్గంలోనే ప్రయాణించారు. హెలికాప్టర్‌కు వాతావరణం అనుకూలించలేదు. దారిపొడవునా ప్రజలు నిల్చుని ఆయనకు ఘన స్వాగతం పలికారు. చురాచాంద్‌పూర్‌లో తనకు లభించిన ప్రేమ జీవితాంతం మర్చిపోనని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇంఫాల్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా కాంగ్రెస్ యువజన విభాగంతోపాటు మణిపూర్ పీపుల్స్ పార్టీ (ఎంపీపీ) నిరసన తెలిపాయి. ఆయన పర్యటనను రాజకీయ ఎత్తుగడగా విమర్శించాయి.

**దేశ ఐక్యతకు స్ఫూర్తి హజారికా గళం**

భారత రత్న భూపేన్ హజారికా గళం నుంచి జాలువారిన గీతాలు దేశ ఐక్యతకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అవి ప్రజల్లో శక్తిని నింపుతున్నాయని తెలిపారు. అస్సాంలోని గువాహటిలో శనివారం సంగీత దిగ్గజం హజారికా శత జయంత్యుత్సవాల్లో ప్రధాని పాల్గొన్నారు. అనురాధ శర్మ పూజారి రాసిన హజారికా జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. రిజర్వు బ్యాంకు తయారుచేసిన రూ.100 రూపాయల స్మారక నాణేన్నీ విడుదల చేశారు. 21 భాషల్లోకి అనువదించిన ఓ పుస్తకాన్నీ ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. హజారికా గీతాలు 'ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్' భావనను కలిగి ఉన్నాయని తెలిపారు. 'హజారికా భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు. కానీ ఆయన గళం ప్రజలను శక్తి అందిస్తూనే ఉంది. ఆయన గీతాలు దేశాన్ని ఐక్యంగా ఉంచుతున్నాయి. భారతీయ సంప్రదాయాల్లో ఆయన పాతుకుపోయారు. హింస చెలరేగినప్పుడు ఐక్య ఈశాన్యం కోసం ఆయన తన గళాన్ని వినిపించారు. ఆయనకు భారత రత్న ఇవ్వడం మొత్తం ఈశాన్యానికే గర్వకారణం. నేను ఆయన శత జయంత్యుత్సవాల్లో పాల్గొనడాన్ని గౌరవంగా భావిస్తున్నా' అని ప్రధాని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో సాంస్కృతిక అనుసంధానం అత్యంత ముఖ్యమైనదని అభిప్రాయపడ్డారు. హజారికా శత జయంత్యుత్సవ వేడుక 18 నిమిషాల సంగీత కార్యక్రమంతో ప్రారంభమైంది. ఇందులో 1,200 మంది కళాకారులు పాల్గొన్నారు. వారు అస్సామీ, బెంగాలీ, హిందీ, ఆంగ్లంలో 14 హజారికా గీతాలను ఆలపించారు.

## డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదు

కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు వివిధ హామీలతో తమిళ ప్రజలను మోసం చేస్తున్నాయని తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన.. భాజపా, డీఎంకేలపై విరుచుకుపడ్డారు. ప్రజలను హింసించే వారిని ఎవ్వర్నీ విడిచిపెట్టమన్నారు. పూర్వం రాజులు యుద్ధాలకు వెళ్లేముందు కులదేవతలకు ప్రార్థనలు చేసేవారని.. అదేవిధంగా తాను తిరుచ్చిరాపల్లిని సందర్శించానన్నారు. ఇక్కడ నుంచి మొదలుపెట్టే ఏ రాజకీయ కార్యక్రమమైనా చివరకు కీలక మలుపు తిరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.
కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న ఒకేదేశం–ఒకే ఎన్నిక విధానాన్ని విజయ్ వ్యతిరేకించారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందని, దక్షిణాది రాష్ట్రాల బలం తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్య, విపత్తు సాయం సహా వివిధ కార్యక్రమాల కోసం తమిళనాడుకు నిధులు మంజూరు చేయకపోవడంపై మండిపడ్డారు. దీంతోపాటు హిందీ భాషను తమపై రుద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇలా రాష్ట్రానికి భాజపా ద్రోహం చేస్తుంటే.. డీఎంకే సొంత ప్రజలనే మోసం చేస్తోందని ఆరోపించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని దుయ్యబట్టారు. మరో సభలో మాట్లాడుతూ.. డబ్బు కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవ కోసమే వచ్చానని పేర్కొన్నారు.

**మొరాయించిన మైకు**

విజయ్ తొలి ప్రచార సభలో మైకు మొరాయించింది. దాదాపు 20 నిమిషాల ప్రసంగం చేసినప్పటికీ కేవలం రెండు, మూడు నిమిషాలే స్పష్టంగా వినిపించింది. వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు తరలిరాగా.. విజయ్, విజయ్ అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.

## ఇథనాల్ బ్లెండింగ్ విఫలం

న్యూఢిల్లీ

పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలపడంపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతున్న తరుణంలో డీజిల్‌లో ఇథనాల్ కలపడం విఫలమైందని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అంగీకరించారు. డీజిల్‌లో పదో వంతు ఇథనాల్‌ను కలపడం కోసం చేసిన ప్రయోగాలు విఫలమయ్యాయని తెలిపారు. మరోవైపు డీజిల్‌కు 10 శాతం ఐసోబ్యూటనాల్‌ను కలపడం సాధ్యమవుతుందా? అనే అంశంపై ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్ఏఐ) పరీక్షలు చేస్తున్నదని చెప్పారు. ఇండియా సుగర్ అండ్ బయో–ఎనర్జీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) వార్షిక సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. ఐసోబ్యూటనాల్‌ను ఇతరత్రా వేటితోనూ కలపకుండా ఉపయోగించడంపై కూడా ప్రయోగాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఐసోబ్యూటనాల్ అనేది ఆల్కహాలిక్ కాంపౌండ్, దీనికి మండే స్వభావం ఉంటుంది. పెయింట్స్, కోటింగ్ వంటి పరిశ్రమల్లో దీనిని ద్రావణంగా ఉపయోగిస్తారు. గడ్కరీ మాట్లాడుతూ, ఇటీవల ట్రాక్టర్ కంపెనీలు, వ్యవసాయ పరికరాల తయారీదారుల సమావేశం జరిగిందని, సీఎన్‌జీ, ఐసోబ్యూటనాల్ మిశ్రమం సాధ్యాసాధ్యాల గురించి ఆత్రుత వ్యక్తం చేశారని తెలిపారు.

**ఈ20 ప్రయోగంపై వాహనదారుల్లో వ్యతిరేకత**

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తాము కొంటున్న పెట్రోలులో 20 శాతం ఇథనాల్ ఉన్నట్లు తెలుసుకుని వాహనాల యజమానులు ఉలిక్కిపడ్డారు. ఈ విధానాన్ని 2030నాటికి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ అకస్మాత్తుగా, రహస్యంగా దీనిని ముందుగానే అమల్లోకి తెచ్చింది. ఫలితంగా ప్రజాగ్రహం వెల్లువెత్తింది. అయితే ఇథనాల్ వాడకం వల్ల వాహనాల మైలేజీ దెబ్బ తింటుందని, కొన్ని పరికరాలు దెబ్బ తింటాయని నిపుణులు చెప్పారు. డీలర్లు మాత్రం ఫ్యూయల్ ఎఫిషియెన్సీ ప్రయోగశాల పరిస్థితుల్లో 2–4 శాతం మేరకు తగ్గవచ్చునని చెప్తున్నారు. రోడ్డుపైకి వెళ్లిన తర్వాత, పాత వాహనాలకు ఈ తగ్గుదల మరింత పెరగవచ్చు. దీనిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. వాహనాల్లో స్వల్ప మార్పులు చేసుకుంటే సరిపోతుందని చెప్పింది. అయితే ఆయన తాజా ప్రకటనతో ఇథనాల్ 'భావి ఇంధనం' అంటూ ఆయనే చెప్పిన మాటలు డొల్ల అని తేలిపోయింది. ఇథనాల్ కలిపిన పెట్రోల్ ధర లీటరుకు కేవలం రూ.22 మాత్రమే ఉంటుందని ఆయన చెప్పిన మాటలు కూడా నిజం కాలేదు.

## నేవీ చేతికి ఆండ్రోత్ యుద్ధనౌక!

కోల్‌కతా



తీర ప్రాంతానికి చేరువలోని సాగరజలాల్లో శత్రు జలాంతర్గాముల ఉనికిని పట్టేసే యుద్ధనౌక అండ్రోత్ శనివారం నౌకాదళం చేతికి అందింది. కోల్‌కతాలోని ప్రభుత్వ రంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) దీన్ని రూపొందించింది. ఈ శ్రేణిలో ఇది రెండో యుద్ధనౌక. మొదటిది ఐఎన్ఎస్ అర్నాలా. అది జూన్ 18న లాంఛనంగా భారత నౌకాదళంలో చేరింది. లక్షదీవుల్లోని అండ్రోత్ అనే దీవి పేరును రెండో యుద్ధనౌకకు ఖరారు చేశారు. ఇందులో దేశీయంగా రూపొందించిన 30 ఎంఎం సర్ఫేస్ గన్ ఉంది. లోతు తక్కువగా ఉన్న జలాల్లోని జలాంతర్గాములను వేటాడే 16 అధునాతన నౌకలకు నేవీ ఆర్డర్ పెట్టింది. ఇందులో ఎనిమిదింటిని జీఆర్ఎస్ఈ ఉత్పత్తి చేస్తోంది. తీర ప్రాంతానికి చేరువలోని జలాలపై నిఘావేసే సామర్థ్యం వీటికి ఉంది. విమానాలతో సమన్వయం చేసుకుంటూ శత్రు జలాంతర్గాములను వేటాడగలవు. అధునాతన పోరాట నిర్వహణ వ్యవస్థలు వీటి సొంతం. ఈ యుద్ధనౌకల్లో తేలికపాటి టోర్పిడోలు, జలాంతర్గామి విధ్వంసక రాకెట్లు ఉన్నాయి.

# నేపాల్ సంక్షోభం...కోల్‌కతా రెడ్‌లైట్ ఏరియాను తాకిన వైనం!

నేపాల్‌లో సంభవించిన తాజా పరిణామాలు అక్కడి సంక్షోభ ప్రభావం ఎల్లలు దాటుతోంది. అనేక దేశాల్లో విస్తరించిన ఉన్న నేపాలీయుల గుండెల్లో గుబులు రేపుతోంది. అదే క్రమంలో మన దేశంలోని పలు సంప్రదాయ వ్యభిచార కేంద్రాల్లో, కోల్‌కతాలోని రెడ్ లైట్ ఏరియాగా పేరొందిన ప్రాంతంలోనూ ఈ పరిణామాల ప్రభావం పడింది. కోల్‌కతాలో, ముఖ్యంగా సోనాగాచిలో నేపాల్ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి, గతంతో పోలిస్తే కొంత మేర తగ్గినప్పటికీ అక్కడ నేపాల్ మహిళలు పెద్ద సంఖ్యలోనే ఇప్పటికీ వ్యభిచార వృత్తిలో ఉన్నారు. కాలిఘాట్ నుంచి హౌరా హుగ్లీలోని పలు వ్యభిచార గృహాలలో నేపాలీలే ప్రధాన భాగాన్ని ఆక్రమించారు, ప్రస్తుతం నేపాల్‌లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు వీరిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. "నేను మూడు రోజులుగా నా తల్లితో మాట్లాడలేదు. నేను కాల్ చేయడానికి ప్రయత్నించిన ప్రతిసారీ, నెట్‌వర్క్ పనిచేయడం లేదని ఫోన్ చెబుతుంది. ఆమె సురక్షితంగా ఉందో లేదో కూడా నాకు తెలియదు," అని దశాబ్ద కాలంగా సోనాగాచిలో నివసిస్తున్న తూర్పు నేపాల్‌కు చెందిన ఒక సెక్స్ వర్కర్ తనను కలిసిన మీడియా ప్రతినిధుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తోంది. "ప్రతి నెలా నేను పోఖారా సమీపంలోని మా తాతామామలతో నివసించే నా ఇద్దరు కుమారులకు డబ్బు పంపుతాను. ఈ నెల, నేను ఏదైనా పంపగలనో లేదో నాకు తెలియదు. వారికి డబ్బు రాకపోతే, నా పిల్లలు ఏం తింటారు? ఎలా తింటారు?" అంటూ మరొక మహిళ విలపించింది. వీరందరి ఆందోళన ఏమిటంటే వారి కుటుంబాల మనుగడ. వారు అలా వేల కిలో మీటర్లు ప్రయాణించి వచ్చి విటుల ముందు తమ శరీరాన్ని విస్తరాకులా పరుస్తున్న కారణమే అది. మన కోల్‌కతా నుంచి నేపాల్‌కు వీరి ద్వారా వెళ్లే మొత్తాలు పెద్దవేమీ కాకపోయినప్పటికీ, గ్రామీణ నేపాల్‌లోని పలు కుటుంబాలకు అవే జీవనాధారం. ఈ ఆకస్మిక సంక్షోభం వీరిపై ఆర్థిక ఒత్తిడిని సృష్టించడమే కాకుండా వారి నిస్సహాయ భావనను మరింత తీవ్రతరం చేసింది. "మేం ఇంటికి వెళ్లాలనుకుంటున్నా, మార్గం కనపడడం లేదు," అని సోనాగాచిలోని మరో నేపాలీ మహిళ అన్నారు. "సరిహద్దు మూసివేశారు అనేక విమానాలు రద్దు అయ్యాయి. మేం ఇక్కడ మా కుటుంబాలు అక్కడే చిక్కుకున్నాయి. మేం నిస్సహాయంగా ఉన్నాం." అంటూ ఆమె భోరుమంది. "ఈ మహిళలు బాధలో ఉండటం సహజం. వారు తమ కుటుంబాలను సంప్రదించలేరు, అలాగే చెల్లింపులు వారికి చేరుతాయో లేదో కూడా వారు ఖచ్చితంగా చెప్పలేరు. అధికారులతో సమావేశం నిర్వహించి, వారు తమ కుటుంబాలతో మాట్లాడి ఇంటికి తిరిగి డబ్బు పంపగలిగే మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తాము' అని స్థానిక మహిళల సమస్యలపై పనిచేసే ముఖోపాధ్యాయ అన్నారు. సోనాగాచిలోని రెడ్%–%లైట్ జిల్లాలో దాదాపు 200 మంది నేపాలీ సెక్స్ వర్కర్లు ఉంటారని అంచనా. దశాబ్దాలుగా, నేపాలీ మహిళలు కోల్‌కతాలోని రెడ్%–%లైట్ బెల్ట్‌లలో నివసిస్తున్నారు. తరచుగా అక్రమ రవాణా కారణంగా సరిహద్దులు దాటి దారుణమైన పరిస్థితులలో తప్పనిసరై ఈ మురికికూపంలో మగ్గిపోతున్నారు.



